ఆంధ్రజ్యోతి

న నాయకులు పాల్గొన్నారు.

# కుటుంబమే నా కథలకు ప్రేరణ

● రచయిత్రి పి.సత్యవతి

విజయవాడ కల్చరల్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): తన కుటుంబమే తన కథలకు ప్రేరణ అని రచయిత్రి పి.సత్యవతి అన్నారు. తన కుటుంబంలో ఎస్ఎస్ఎల్సీ దాటి పై చదువులు, ఉద్యోగం, రచనలు మొట్టమొదటిసారిగా చేసింది తానే అని, కుటుంబంలో తాను చేసిన తిరుగుబాట్లనే కథా రచన చేశానని రచయిత్రి, కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారగ్రహీత పి.సత్యవతి తెలిపారు. ఆదివారం శిఖర స్కూల్‌లో కేంద్ర సాహిత్య అకాడమీ, విజయవాడ సాహితీమిత్రులు సంయుక్తంగా నిర్వహించిన కథాసంధి కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. ఇల్లలకాగానే, గొడుగు, పేరులేని పిల్లలు, సూపర్ మామ్ సిండ్రోమ్, దమయంతి కూతూరు లాంటి అనేక కథలు, ఒక హిజ్రా ఆత్మకథ లాంటివి పాఠకుల ఆదరణ పొందాయని ఆమె చెప్పారు. కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యుడు ప్రసేన్, శ్రీ శ్రీ విశ్వేశ్వరరావు, సీతారాం, బండ్ల మాధవరావు పాల్గొన్నారు.



కథాసంధి కార్యక్రమంలో మాట్లాడుతున్న రచయిత్రి సత్యవతి